ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 26.12.24 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. సినీ పరిశ్రమ సమస్యల పరిష్కారానికి మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు.
2. విపత్తు హెచ్చరిక విషయంలో భారతదేశం నేడు ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచి ఇతర దేశాలకు కూడా సేవలందిస్తోందని శాస్త్ర సాంకేతిక, భూ భౌతిక శాస్త్రల మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.
3. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు న్యూఢిల్లీలో వివిధ రంగాల్లో అసాధారణ ప్రతిభ చూపించిన 17 మంది చిన్నారులకు 'ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్'ను ప్రదానం చేశారు.
4. 2028 సంవత్సరం నాటికి ప్రపంచ దేశాల్లో మన దేశ ఆర్థిక ప్రగతి మూడవ స్థానంలో ఉండే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పని చేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు.

---------------------------

**SUB – COMMITTEE**

సినీ పరిశ్రమ సమస్యల పరిష్కారానికి మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ రోజు హైదరాబాద్‌లో సినీ పరిశ్రమ ప్రముఖులతో సమావేశమైన సందర్భంగా ఈ మేరకు ఆయన నిర్ణయం

తీసుకున్నారు. గంట పాటు జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి పలు అంశాలపై చర్చించారు. పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సినీ ప్రముఖుల కమిటీని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కోరారు. ప్రభుత్వానికి సినిమా పరిశ్రమ కూడా ముఖ్యమని, తెలుగు సినీ పరిశ్రమకు ఒక బ్రాండ్ రావాలని, దానిని మరింత అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. హైదరాబాద్‌కు హాలీవుడ్, బాలీవుడ్ వచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఇతర సినీ పరిశ్రమల దృష్టిని ఆకర్షించేందుకు నగరంలో అంతర్జాతీయ సదస్సును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గంజాయి, డ్రగ్స్ కు వ్యతిరేకంగా, సామాజిక అంశాలపైన సినీ పరిశ్రమ ప్రచారం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

**PN**

---------------------------

**CPI-FILMS**

సినిమాలను ప్రమోట్ చేయడంలో బాధ్యతాయుతమైన వైఖరి అవలంభించేందుకు ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాలని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ కోరారు. హింస, అసభ్యత, నేరపూరిత చర్యలను ప్రోత్సహించే చిత్రాలను నిరుత్సాహపరుస్తూ, అర్థవంతమైన సామాజిక సందేశాలతో కూడిన చిత్రాలకు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈరోజు మీడియాతో మాట్లాడుతూ.. నారాయణ - సమాజానికి సానుకూల సందేశాలను అందించే చిత్రాలను విస్మరిస్తూ, హానికరమైన ఇతివృత్తాలతో కూడిన చిత్రాలకు ప్రభుత్వం మద్దతునిస్తోందని విమర్శించారు.

**PN**

------------------------

**INCOIS**

విపత్తు హెచ్చరిక విషయంలో భారతదేశం నేడు ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచి ఇతర దేశాలకు కూడా సేవలందిస్తోందని శాస్త్ర సాంకేతిక, భూ భౌతిక శాస్త్రల మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. 2004 హిందూ మహాసముద్ర సునామీ 20వ స్మారక దినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని INCOISలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. 2004లో విషాదకరమైన సునామీ తర్వాత INCOISను రూపొందించామని, 2014 తర్వాత ప్రపంచంలోనే అత్యంత అత్యాధునిక ఇన్‌స్టిట్యూట్‌గా గుర్తింపు పొందేందుకు వేగంగా అడుగులు వేసిందని మంత్రి గుర్తుచేశారు. భారతదేశంలోని 10,749 మందితో సహా ప్రపంచవ్యాప్తంగా 2 లక్షల30 వేల మంది ప్రాణాలను బలిగొన్న విపత్తు సునామీని గుర్తుచేసుకుంటూ, డాక్టర్ జితేంద్ర సింగ్ నేర్చుకున్న అమూల్యమైన పాఠాలు, ఆ తర్వాత వచ్చిన పరివర్తన విధానాలను వివరించారు.

**DESK**

-----------------------

**PREZ-BAL PURASKAR**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు న్యూఢిల్లీలో వివిధ రంగాల్లో అసాధారణ ప్రతిభ చూపించిన 17 మంది చిన్నారులకు 'ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్'ను ప్రదానం చేశారు. 14 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుండి వచ్చిన పిల్లలు కళలు, సంస్కృతి, ధైర్య సాహసాలు, ఆవిష్కరణలు, శాస్త్ర సాంకేతిక రంగం, సామాజిక సేవ, క్రీడలు, పర్యావరణంలో వారి విజయాలకు గుర్తింపు పొందారు. ప్రతి అవార్డు గ్రహీత పతకం, ప్రశంసా పత్రం, సర్టిఫికేట్ ను అందుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రపతి... వీర్ బాల్ దివాస్ సందర్భంగా బాలల

ధైర్యసాహసాలను, త్యాగాన్ని ప్రశంసించారు. ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార గ్రహీతలతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా సంభాషించారు.

**NSD**

----------------------------

**PM –VEER BAL DIWAS**

యువశక్తి కారణంగా ప్రపంచ దేశాలు భారత్ ను ఎంతో ఆసక్తిగా చూస్తున్నాయని ప్రధానమమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ రోజు న్యూ ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన వీర్ బాల్ దివస్ కార్యక్రమంలో మాట్లాడుతూ... మోదీ, యువతకు సాధికారత కల్పించడానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిచ్చిందన్నారు. స్టార్టప్ ఎకోసిస్టమ్, స్పేస్ ఎకానమీ, క్రీడలు, మౌలిక సదుపాయలు, నైపుణ్యాభివృద్ధి ఇంటర్న్ షిప్ పథకాలు యువతకు ప్రయోజనం చేకూర్చడమే లక్ష్యంగా ఉన్నాయని మోదీ చెప్పారు.

**NSD**

------------------------

**EC**

2024 లోకసభ ఎన్నికల్లో 64 కోట్ల 64 లక్షల ఓట్లు పోలయ్యాయని, పురుషుల కంటే మహిళా ఓట్లు 65.78 శాతం ఎక్కువగా ఉన్నాయని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. ఎన్నికల సంఘం విడుదల చేసిన 42 గణాంకాల సమగ్ర నివేదికలలో ఈ వివరాలు తెలిపింది. ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, ఒడిశా, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి 14 గణాంకాల నివేదికలను కూడా విడుదల చేసింది. ఈ ఏడాది నమోదైన థర్డ్ జెండర్ ఓటర్లు 23.5 శాతం పెరిగినట్లు పేర్కొంది.

**NSD**

------------------------------

**GROUP-1**

గ్రూప్-1 పరీక్షలకు సంబంధించి కొందరు అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. రిజర్వేషన్లతో సహా పలు అంశాలపై పిటిషనర్లు ఆందోళనలు చేస్తూ ఈ విషయంలో న్యాయపరమైన జోక్యం చేసుకోవాలని హైకోర్టును కోరారు. రిజర్వేషన్లకు సంబంధించిన అంశాలు పరిష్కారమయ్యే వరకు గ్రూప్-1 పరీక్ష ఫలితాల ప్రకటనను నిలిపివేయాలని వారు తమ పిటిషన్లలో కోర్టును అభ్యర్థించారు. వివాదాస్పద అంశాలపై మరింత స్పష్టత వచ్చే వరకు ఫలితాల వెల్లడిని నిలిపివేయాలని కూడా పిటిషనర్లు కోరారు. కాగా దీనిపై వాదనలు విన్న న్యాయస్థానం - వారి పిటిషన్లను కొట్టివేసింది.

**PN**

--------------------------

**తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా ఏపీజీవీబీ**

జనవరి 1 వ తేదీ నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు విలీనం కాబోతుందని జనగామ జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీధర్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఈనెల 31వ తేదీ వరకు జిల్లాలోని అన్ని ఏపీజీవీబీ సేవలు నిలిచిపోతాయని, ఏటీఎంలు, ఆన్లైన్ నగదు లావాదేవీలతో పాటు ఇతర బ్యాంకు కార్యకలాపాలు పూర్తిగా స్తంభించనున్నట్లు శ్రీధర్ తెలిపారు.

**పిటిసి, జనగామ**

----------------------------

**KAVITHA**

తెలంగాణలో వెనుకబడిన తరగతుల కుల గణన పై బీజేపీ తన వైఖరిని స్పష్టం చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కోరారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో బీసీ సామాజికవర్గానికి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కవిత విమర్శించారు. తెలంగాణ కుమ్మరి సంఘం ప్రతినిధులతో ఈరోజు జరిగిన సమావేశంలో కవిత మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం కుల వృత్తుల వారి సంక్షేమాన్ని విస్మరించిందని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలులో జాప్యం, కామారెడ్డి డిక్లరేషన్ తో సహా నెరవేర్చని హామీలపై కవిత ప్రశ్నించారు.

**PN**

-----------------------------

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**

2028 సంవత్సరం నాటికి ప్రపంచ దేశాలలో మన దేశ ఆర్థిక ప్రగతి మూడో స్థానంలో ఉండే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని అందుకు అనుగుణంగా అధికారులంతా పనిచేయాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కోరారు. నారాయణపేట జిల్లా నర్వ మండలం రాయికోడ్ గ్రామంలో ఆయన ఈ రోజు పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా ఉన్నత అధికారులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.... గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. పిల్లలకు ఇస్తున్న పౌష్టికాహారాన్ని మంత్రి పరిశీలించారు. గర్భిణీలకు అందిస్తున్న ఆహారం పై ఆరా తీశారు. గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్నీ పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ వెనక బడిన ప్రాంతాలను కేంద్రం గుర్తించి వాటిని అన్ని

విధాలుగా అభివృద్ధి చేయాలని దేశవ్యాప్తంగా 112 జిల్లాలలో 500 మండలాలలో సంపూర్ణత అభియాన్ కార్యక్రమం అమలు చేస్తున్నట్లు తెలిపారు.

**PTC**

------------------------------

## WEATHER

హైదరాబాద్‌లో ఈ రోజు దట్టమైన పొగమంచు కారణంగా ఆకాశం మేఘావృతమై కొన్ని ప్రాంతాలను కమ్మివేసింది. వచ్చే 24 గంటల పాటు ఆకాశం మేఘావృతమై ఉంటుందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఉదయం నుంచి ఆకాశంలో దట్టమైన చీకటి మేఘాలు వ్యాపించగా, కొన్ని చోట్ల చిరుజల్లులు కురిశాయి. రేపు రాష్ట్రంలోని కొన్ని చోట్ల తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని కూడా వాతావరణ శాఖ పేర్కొంది.

**PN**

------------------------------



**SUB-COMMITTEE:** The State government has announced cabinet subcommittee for addressing the film industry issues.The decision to this effect was taken during Chief Minister Revanth Reddy's meeting with film industry personalities in Hyderabad today. During the one-hour meeting, a host of issues were discussed by the Chief Minister. He also wanted the film personalities to constitute a committee to address the faced by the industry. The Chief Minister stressed that film industry was equally important for the government and a brand for the Telugu industry is to be created and want to develop it further. The film personalities had shared the issues pertaining to the industry. He said Hyderabad was the best among

cosmopolitan cities. The Chief Minister announced that measures were being taken to get Hollywood and Bollywood to Hyderabad. A international conference is being planned in the city to draw the attention of other film industries, he said. Chief Minister instructed the film personalities to promote awareness campaigns on drug abuse and other social issues. PN 14

**PM - VEER BAL DIWAS:** Prime Minister Narendra Modi has stressed that the world looks at India with hope and expectations because of the power of the youth. Addressing Veer Baal Diwas at Bharat Mandapam in New Delhi today, Modi said the government's biggest focus in policy is empowering the youth. He stressed that all policies, whether for the start-up ecosystem, space economy, sports, manufacturing industry, skill development, or internship schemes, are youth-centric and aimed at benefiting young people. NSD 7

**PREZ-BAL PURASKAR:** President Droupadi Murmu conferred the 'Pradhan Mantri Rashtriya Bal Puraskar' on 17 children for their exceptional achievements in seven various categories in New Delhi today. The children, who hail from 14 States and Union Territories, were recognized for their accomplishments in Art and Culture, Bravery, Innovation, Science and Technology, Social Service, Sports, and Environment. Each awardees received a medal, a certificate, and a citation booklet. Addressing the gathering on the occasion, President Murmu paid homage to the bravery and sacrifice of the Sahibzadas on Veer Bal Diwas. Congratulating the children who received awards, the President remarked that their work is extraordinary and astonishing. Prime Minister Narendra Modi also interacted with the Pradhan Mantri Rashtriya Bal Puraskar awardees. NSD 11



**CONDEMNED:** BRS leaders including working president KT Rama Rao and senior MLA Harish Rao condemned the arrest of Errolla Srinivas, senior BRS leader and former SC-ST Commission chairman from his residence at West

Maredpally in Hyderabad this morning. The BRS leaders called it a blatant act of harassment and intimidation against the opposition leaders.In a statement, Rama Rao charged Congress government with targeting BRS leaders for questioning unfulfilled election promises to Dalit and Bahujan communities said. He demanded Srinivas's immediate release and an end to a "toxic culture" of false cases against the political opponents. PN 8

**INCOIS:** Union Minister of State (Independent Charge) for Science and Technology, Earth Sciences Dr. Jitendra Singh said that India today has emerged as a global leader in disaster warning and is catering to other nations as well. He was speaking at an event organized to commemorate the 20th anniversary of the 2004 Indian Ocean Tsunami at INCOIS in Hyderabad. The Minister recalled that the INCOIS was conceptualised following the tragic Tsunami in 2004 and after 2014, it made rapid strides to be recognised as the world's most state -of-the - art institute of its kind . Recalling the catastrophic tsunami that claimed over 230,000 lives worldwide, including 10,749 in India, Dr. Jitendra Singh remarked on the invaluable lessons learnt and the transformative policies that followed. DESK10

**E-CHALLANS:** The Hyderabad traffic police today clarified that the false and misleading information was under circulation on the social media and other online platforms regarding discounts being offered on pending traffic e-Challans by traffic police. Hyderabad Additional Commissioner of Police, Traffic, Viswaprasad, in a statement, clarify no discounts were offered on pending traffic e-Challans. PN 6

**CPI-FILMS:** CPI Secretary Narayana urged government to take a more responsible stance in promoting films. He called for the support of films with meaningful social messages while discouraging those that glorify violence, vulgarity, and criminal activities. Speaking to media today, Narayana pointed out that films with strong social messages often face challenges at the box office. He questioned the government's continued support for films with harmful themes while ignoring films that offer positive messages to society. PN 7

**EC:**The Election Commission (EC) said that the 2024 Lok Sabha elections saw 64.64 crore votes being polled, and the number of female votes outshined male participation with 65.78 percent. The data was mentioned in a comprehensive set of 42 statistical reports released by the poll body. It also released 14 statistical reports for the assembly elections held in Andhra Pradesh, Arunachal Pradesh, Odisha, and Sikkim. The Lok Sabha 2024 report said that there was an increase of 23.5 percent in registered Third Gender Electors this year. The Commission, in a statement, said that this suo motu initiative is to enhance public trust, which constitutes the underpinning of India's electoral system.NSD 9

**WEATHER:** A dense fog and cloudy sky covered parts of Hyderabad this afternoon. The India Meteorological Department issued a bulletin in the afternoon forecasting a generally cloudy sky for the next 24 hours. Dark clouds have spread over the sky above the city since the morning and it has drizzled in a few places. It has also forecast light to moderate rain or thundershowers very likely at a few places in the State tomorrow. PN 6

**GROUP 1:** The Telangana High Court has dismissed petitions filed by certain candidates regarding the Group-1 examinations. The petitioners had raised concerns on various issues, including reservations, and sought judicial intervention. In their petitions, they requested the court to withhold the announcement of the Group-1 examination results until the matters related to reservations were resolved. The petitioners also sought directions to halt the publication of results until further clarity was achieved on the disputed issues. After hearing the arguments, the court dismissed their petitions. PN 8

**KAVITHA:** BRS MLC K Kavitha has called on the BJP to spell out its stance on the Backward Classes (BC) caste census in Telangana. She criticised the Congress government for failing to honour its promises to the BC community under the Kamareddy BC Declaration.During a meeting with representatives of Telangana Kummari Sangam today, Kavitha accused the Congress government of neglecting the welfare of people of caste-based occupations. She questioned about unfulfilled promises, including the Kamareddy Declaration and the delay in implementing 42 per cent reservations for BCs in local body elections. PN 8



**BANDI SANJAY DIRECT**

**HEADLINES**

1. The State government announces cabinet subcommittee for addressing the film industry issues.
2. Union Minister of State for Science and Technology, Earth Sciences Dr. Jitendra Singh says India has emerged as a global leader in disaster warning.
3. Bandi Sanjay
4. President Droupadi Murmu conferred the ‘Pradhan Mantri Rashtriya Bal Puraskar’ on 17 children for their exceptional achievements in seven various categories in New Delhi today.

**ORDER**

SUB COMMITTEE – CPI FILMS - INCOIS – BANDI SANJAY – EC -

**BREAK**

KAVITHA – GROUP 1 – PREZ BAL PURSAKAR – PM VEER BAL DIWAS – E CHALLANS – CONDEMNED – OTHER ITEMS IF ANY....